THE ANDHRA PATRIKA MADRAS

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
కీ॥ శే॥ చేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0 7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

317942

త్వరపడండి! త్వరపడండి!!
చిత్తూరుజిల్లా వ్యావసాయిక, పారిశ్రామిక, కళల ప్రదర్శనములు శ్రీరామనవమి మహోత్సవకాలంలో 15-4-51 నుండి 5-5-51 వరకు చిత్తూరులో జరుగును "స్టాల్సు" కావలసినవారు వెంటనే తెలుపండి
అధ్యక్షులు N P వెంగళ్వరాయనాయుడు జిల్లాబోర్డు అధ్యక్షులు
కార్యదర్శులు గాదెరాజు రామమూర్తి పి చిన్నస్వామి

Regd. No M, 1118 సంపుటం 38 సంచిక 4 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 4-4-1951 వెల 1 అణా

'కాశ్మీర్ సమస్యపై ఏ విషమ పర్యవసానాలకైనా భారతదేశం సిద్ధమే'

ప్రధాని నెహ్రూ అభయం

పసిఫిక్ రక్షణసంధి ముసాయిదా తయారు

వాషింగ్టన్, ఏప్రిల్ 2: అమెరికా విదేశాంగ శాఖాధికారులు ఈ వారంలో ఉత్తర అట్లాంటిక్ సంధి పద్ధతిపై పసిఫిక్ రక్షణ సంధిపత్రం ముసాయిదా తయారుచేయడం ప్రారంభిస్తారని ఈ రోజున అమెరికన్ వార్తా పత్రికలు ప్రచురించిన వార్తలవల్ల తెలుస్తున్నది

పసిఫిక్ సంధిలో అమెరికా ఆస్ట్రేలియా న్యూజీలాండు ఫిలిప్పీన్సు, తదితర పసిఫిక్ ప్రాంతపు దేశాలు ఉంటాయట

జపాన్‌తో జరుపుకొనబోయే శాంతి సంధిని పెలవరిచేని విధంగా ఏర్పాటుచేసే రెండు సంధులలో అది ఒకటి

జపాన్ ఆక్రమణ ముగిసినతరువాత జపాన్‌లోను, పరిసర ప్రాంతాలలోను అమెరికన్ సైన్యాలు నిలిపి ఉంచడానికై జపాన్‌తో ప్రత్యేకంగా అమెరికా జరుపుకునే ఒడంబడిక రెండవది

పరిష్కర్త నియామకం జాతికి అవమానకరమని హెచ్చరిక

శ్రీనగర్, ఏప్రిల్ 2 ఏది ఏమయినాసరే కాశ్మీర్ విషయమై బ్రిటన్ అమెరికాలు భద్రతామండలిచేత చేయించిన తీర్మానాన్ని భారతదేశం అంగీకరించేది లేదనీ, ఈ తిరస్కరణవల్ల రాగల పర్యవసానాలన్నిటినీ ఎదుర్కొటానికి తాము సిద్ధంగా వున్నామనీ, భారతి ప్రధాని పండిట్ నెహ్రూ ఈవేళ ఇక్కడ వుద్ఘాటించాడు

"కాశ్మీర్ వివాదను తీర్చడానికి పరిష్కర్తని నియమించాలన్న ప్రతిపాదన సంస్థాన ప్రజల ఆత్మగౌరవానికే భంగకరం, అంతేగాదు యావద్భారత జాతికీ యిది తీరని అవమానం ఈ సవాలును మనం ధైర్యంగా ఎదుర్కొని తగిన ప్రతిక్రియ చేయగలమని నేను గాఢంగా విశ్వసిస్తున్నాను" అని పండిట్ నెహ్రూ నొక్కి చెప్పాడు

జాతీయమహాసభ కార్యకర్తల సమావేశంలో వుపన్యసిస్తూ పండిట్ నెహ్రూ ఈ విధంగా అన్నారు

"ఇండియాను వంచి మెడలువిరిచి మధ్యవర్తి తీర్పుకు ఒప్పించగలమనుకుంటే అది చాలా పొరపాటు; ఇది ఒక్క జాతికి సాధ్యం కాదని ముందుగానే స్పష్టం చేయగోరుతున్నాను కాని అట్లా అని ఈ వివాదను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి మేంచేస్తూవచ్చిన ప్రయత్నాలను విరమిస్తామని అరంకోను. ఈ ప్రయత్నాలను ఇక ముందు కూడా యథాశక్తిగా పొగిస్తూ సహాయం ఎవరికడ లభించినా స్వీకరిస్తూనే వుంటాం

భద్రతామండలి చేసిన ఈ తీర్మానాన్ని చూసి జాతీయమహాసభ కార్యకర్తలైన మీరు ఏ విధమైన ఆదురా భయముపెట్టుకో పనసరం లేదు, ఈ తీర్మానం జరగకపోతే భావించి మీ నిర్ణీత కార్యక్రమాన్ని మీరు స్వేచ్ఛగా సాగించుకొనిపోండి రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు జరపడానికి ఈ తీర్మానం రొంత మాత్రం బాధకం కాదు అంగ్లో అమెరికన్ తీర్మానం గురించి భారత ప్రభుత్వం అభిప్రాయాలను వివరిస్తూ పార్లమెంటులో ఇటీవల నే డొక ప్రకటన చేసివున్నారు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కూడా తన అభిప్రాయలతో సంపూర్ణంగా ఏకీభవిస్తోంది బ్రిటన్ అమెరికాలు అసలు మొట్టమొదట్లో ప్రవేశపెట్టిన తీర్మానం మరీ విపరీతంగానూ జాగు ప్పాకరంగానూ వుంది

రేడియోవారి ప్రతిపాదించిన తీర్మానం మొదటిదానికంటె కొంచెం నయమేగాని, తీర్మానంలోని ప్రధాన ప్రాతిపదికవిషయాలేమైతే వున్నాయో వాట్లలో సూత్రం లేశమున్నూ మార్పు చెయ్యలేదు అటు ఈ సమస్యాపరిష్కారానికి వారవలంబించిన దృక్పథమే అస్పష్టంగా వుంది భారతదేశం తీర్మానంలోని అనేక అంశాలకు ఆక్షేపణ తెలిపినప్పటికీ, భద్రతామండలి ఆ ఆక్షేపణలను తోసివేసి ఈ తీర్మానాన్ని పాసుచేసింది భద్రతామండలి పాసుచేసిన మాత్రంచేత తీర్మానం మనకు అమోదయోగ్యమైపోదు, మన మొదట్లో తెలిపిన ఆక్షేపణలన్నీ యథాతథంగా నిలిచే వున్నాయి

ఇండియా ఏ విషయంలోను అనవసరమైన కొట్లాటలకు దిగదనీ, భారతదేశం సర్వకాల

(2 వ పేజీ చూడుడు)

'ఒకటి రెండు నెలలలో దేశంలో నూలు, గుడ్డల కొరత పోతుంది'

ఉత్పత్తి పెరుగుతుందని మెహతాబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 "దేశంలో నూలు గుడ్డలకు ఏర్పడ్డకొరత ఒకటి రెండు నెలలలో చాలావరకు తగిపోగలదు ఇప్పుడు వాటి ఉత్పత్తి పెరుగుతున్నది జూన్ నెలవాటికి శాస్త్రి ప్రభుత్వాలన్నిటికీ కావలసిన చీరెలు, ధోవతులు సప్లయి చేయబడతవి" అని కేంద్ర వాణిజ్య - పరిశ్రమలమంత్రి శ్రీకృష్ణ మెహతాబ్ నేడు పార్లమెంటులో చెల్లడించారు

వాణిజ్య పరిశ్రమలశాఖ కోరిన గ్రాంట్లమీద రెండు రోజులపాటు జరిగినచర్చకు సమాధానమిస్తూ ఆయన పైవిషయాన్ని తెలియజేశారు కొంత చర్చ జరిగినమీదట కోరిన 2,18 79 000 గ్రాంట్లను పార్లమెంట్ అమోదించింది.

చర్చలో చాలామంది సభ్యులు ప్రభుత్వం కుటీరపరిశ్రమలను ప్రోత్సహించ చటం లేదని విమర్శించారు చాలామంది ధోవతులు చీరెలు కొరతనూ, చేనేతపరిశ్రమకు నూలుకొరతనూ విమర్శిస్తూ కిందటి సం॥ దేశావసరాలను కూడ గమనించకుండా వస్త్ర ఎగుమతులను అనుమతించిందని విమర్శించారు.

టి ఎ రామలింగం చెట్టియార్ చేనేత కార్మికుల దురవస్థను వివరిస్తూ, ఒక కార్మికుడు తిండికిలేక మరణించినట్లు ఇటీల మద్రాసు శాసనసభలో అంగీకరించబడ్డ సంఘటనను ఉదహరించారు ప్రభుత్వం వ్యక్తి నిర్వహణ సంస్థలపట్లనూ, జాతీయ కరణాన్ని గురించీ తమ విధానాన్ని స్పష్టం చేయాలని ఆయన కోరారు మహమ్మద్ ఇబ్రహీం అన్సారీ (బీహార్) గారు చేనేతకార్మికులకు ఎక్కువ నూలు కోటాలను ఇవ్వాలనీ, బ్లాక్ మార్కెట్ దాన్లమీద కఠిన చర్యలను తీసుకోవాలనీ హెచ్చరించారు

పరిశ్రమలకు రక్షణ ఇచ్చేటప్పుడు ప్రజల కష్టనిష్ఠురాలను కూడా గమనించాలని రామస్వామినాయుడుగారు సూచించారు రక్షణ పొందిన పరిశ్రమలు సంతృప్తికరంగా పనిచేసేటట్లు ప్రభుత్వం చూడాలని ఆర్ సి ఉపాధ్యాయగారన్నారు

ఎం వి రామారావ్ (మైసూరు), అలెగ్జాండర్ (తిరువాన్కూరు) గార్లు రబ్బరు ధరలను పెంచాలని కోరారు

మెహతాబ్ గారు తమ జవాబులో ఈకింది విషయాలను వెల్లడించారు

"మనం విదేశాలనుంచి ఏ దిగుమతులనూ తెప్పించుకోరాదని నిశ్చయిస్తేనే తప్ప, విదేశీధనాన్ని ఆర్జించే వస్త్ర ఎగుమతులను నిలిపివేయలేము నూలు గుడ్డల ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలిస్తున్నవి గడచిన మూడు నెలలలోనూ నూలు ఉత్పత్తి నెల ఒకటికి 86 వేల బేళ్ళ నుంచి 89 వేల బేళ్ళకు పెరిగింది జూన్ నెలకల్లా కాష్మీలకు కావలసిన ధోవతులు, చీరెలు సప్లయికాగలవని హామీ ఇస్తున్నాను జాటి పంఎలీని రాష్ట్రప్రభుత్వాలే నిర్వహించాలి

రబ్బరుప్లాంటేషన్ ధరల కంట్రోలు విషయం ఆలోచించబడుతుంది ధరల పెరుగుదల విషయమై టారిఫ్‌బోర్డు చేసిన నివేదిక పరిశీలి చబడుతున్నది

భారతప్రభుత్వం స్వయంగా గృహపరిశ్రమలను నిర్వహించదు ఎవరయినా సహాయంకోరితే చేయబడుతుంది దేశంలో పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలవారిగా జరగాలి వ్యక్తి నిర్వహణకు సంపూర్ణ సౌకర్యాలు ఇవ్వబడతవి కాని కంట్రోలులేని స్వేచ్ఛ మాత్రం ఇవ్వబడదు"

ఇండోచైనాలో వియత్ మిన్ దాడి వైఫల్యం

హానోయ్, ఏప్రిల్ 1 ఫ్రెంచి సైన్యాలను చుట్టుముట్టి నిశ్శేషంగా హతమార్చడానికి 30 వేల మంది వియత్ మిన్ సైనికులు జరిపిన దాడిని విజయవంతంగా ప్రతిఘటించి వారిని వెనుకకు తిరిగిపోనేటట్లు ఫ్రెంచి సైన్యాధికారులు నేటిరాత్రి ప్రకటించారు

అనంతరం డాంగ్ ట్రూను ఆక్రమించుకొనడానికి ప్రయత్నించిన 5 వేల మంది వియత్ మిన్ సైనికులపై ఫ్రెంచి ఫైటర్ విమానాలు దాడిజరిపినట్ట

ఉత్తరకొరియా సైన్యాధిపతిప్రకటన

లండన్ ఏప్రిల్ 2 "దురాక్రమణ జాతులను కొరియానుండి తరిమి వేయగలమని విశ్వసిస్తున్నట్లు ఉత్తరకొరియా సర్వసైన్యాధిపతి జనరల్ కిమ్‌ఇల్‌సుంగ్ యుద్ధరంగంలోని చైనా పత్రిక విలేఖరులతో చెప్పారు

జనరల్ కిమ్‌ఇల్‌సుంగ్ చైనాసైనికుల క్రమశిక్షణను ప్రశంసించారు

అమెరికా అదనపు పన్నులు

ఆర్థికమంత్రి ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 2 ప్రభుత్వం విధించిన అదనపు పన్నులలో మొదటి వాయిదా పన్నుల వసూలుచేయడం ప్రారంభించడం అవసరమని అమెరికా ఖజానామంత్రి జాన్ స్నైడర్ నేడు ఉద్ఘాటించారు

ఈపన్నుల మొత్తం 10 వేల మిలియన్‌ల డాలర్లదాకా వుంటుంది

రెండోవాయిదా పన్నులవసూళ్లు వచ్చే సాలుదాకా అమలుజరగ వవసరం లేదని ఆయన భావిస్తున్నారు

మార్షల్ సహాయ పథకం 1952తో అంతంకాదని ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్ ఏప్రిల్ 2 మార్షల్ పథకం కింద విదేశాలకు జరుగుతున్న సహాయాన్ని 1952 ఏప్రిల్‌లో ముగించకుండా, ఇంకా కొనసాగించ వలసినదని తాను కాంగ్రెసును కోరబోతున్నట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు చెల్లడించారు

మార్షల్ పథకపు తృతీయ వార్షికోత్సవ సందర్భంలో ఆయన ఒక ప్రకటన చేస్తూ పైవిషయాన్ని చెల్లడించారు

"పశ్చిమ యూరపు ఆర్థిక పునరుజ్జీవనం చాలావరకు సాధించబడినది అయితే ప్రపంచశాంతికి ప్రస్తుతం ఏర్పడిన ప్రమాదాన్ని పట్టి మనమీద కొత్త బాధ్యతలు పడినవి శాంతిని కాపాడి, మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకునే నిమిత్తం, స్వతంత్ర దేశాలన్నీ కలిసి, మన ఆర్థిక సంపదలను సైనిక శక్తిలోనికి మారుస్తున్నాము ఇప్పుడు మార్షల్ సహాయసంస్థను యూరప్ రక్షణ పన్నాహాలకు ఉపయోగించ వచ్చును

బయటనుంచి వచ్చే దురాక్రమణలనూ లోపలనుంచి వచ్చే విద్రోహాలనూ ఎదుర్కొనటానికై యూరప్ ఆసియా తదితర ప్రాంత దేశాలను సైనికంగా, ఆర్థికంగా, నైతికంగా బలపరచాలి మిగిలిన స్వతంత్ర దేశాలతో కలిసి విశ్వవ్యాపక అరక్ష వ్యవస్థ నెలకొల్పటమన్నది మన ముఖ్యాశయాల్లో ఒకటి అందువల్ల మార్షల్ సహాయాన్ని కొనసాగించమని కాంగ్రెసును కోరటానికి నిశ్చయించాను" అని ఆయన వివరించారు

మార్షల్ పథక వార్షికోత్సవంలో ఆ సంస్థ ఉద్యోగుల సమావేశంలో ట్రూమన్ ప్రసంగం చదవ బడ్డది

అమెరికన్ విదేశాగమత్రి ఎచిసన్ ఈ సమావేశానికొక సందేశం పంపుతూ యూరప్ పునరుద్ధరణ ఈ రోజుల్లో ప్రోత్సాహం కలిగించే అంశాల్లో ప్రధానమైనదని అన్నారు ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్‌ని ప్రశ్నిస్తూ, యూరప్ పునరుద్ధరణకు ప్రధాన కారకులలో ఆయన ఒకరని ఎచిసన్ అన్నారు షూమన్ పథకం (యూరప్ ఉక్కు బొగ్గు పరిశ్రమల ఏకీకరణ) యూరప్ ఉదరణకి కాక జర్మనీని యూరప్ దేశాలతో తీసుకుని రావటానికి కూడా ఉపయోగించినదని ఎచిసన్ ప్రశంసించారు

భద్రతా మండలి తీర్మానం

జప్రుల్లా ఆమోదం

లేక్‌సక్సెస్ ఏప్రిల్ 2 కాశ్మీర్ సమస్యపై ఆంగ్లో - అమెరికన్ తీర్మానాన్ని ఆమోదిస్తూ భద్రతామండలి చేసిన నిర్ణయానికి పాకిస్థాన్ అంగీకరిస్తున్నదని పాక్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్ నేడు భద్రతామండలికి తెలియజేశారు భద్రతామండలి ప్రతినిధిని నియమించినా, లేక పరిష్కర్తను నియమించినా, అతనితో పాకిస్థాన్ పూర్తిగా సహకరిస్తుందని ఆయన వెల్లడించారు

ఒక వ్యవహారంమీద వోటింగు జరిగిన తరవాత దానిని గురించి మాట్లాడే అధికారం మండలి సభ్యులకే ఉండదనీ అటువంటప్పుడు పాక్ ప్రతినిధికి ఆ అవకాశం ఇవ్వటం సబబుకాదనీ ఒక 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' మీద వాదించారు

సమితి నియామకంమీద సలహాలు వచ్చే వరకూ మండలి సమావేశం వాయిదాపడినది

మండలి తీర్మానానికి తమ ప్రభుత్వమూ దాన్ని తెలుపుతూ పాక్ ప్రతినిధి జఫ్రుల్లా ఈ విధంగా ప్రసంగించారు "కాశ్మీర్ ప్రతిష్టంభనను పరిష్కరించటానికి భద్రతామండలిచేసిన ప్రయత్నాలను పాకిస్థాన్ ప్రశంసిస్తున్నది కాశ్మీర్ భవిష్యత్తు జనవాక్యం ద్వారానే తేలాలని 1949 జనవరిలో కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానం ముఖ్యమైనది వివాదపక్షులు సేవలు కాశ్మీర్‌లోఉన్నా, లేక సమితి అధ్యక్షుడు లేకపోయినా జనవాక్యాన్ని జరపటం అసాధ్యమని తేలినది

(2-వ పేజీ చూడుడు)

10 లక్షల టన్నుల ధాన్యం సప్లయికి చైనా సూచన

పెకింగ్‌కు త్వరలో భారతప్రభుత్వ ప్రతినిధి ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 ఆహారధాన్యాల కొనుబడికై చైనా ప్రభుత్వంతో రాయబారాలు జరిపేనిమిత్తం భారతప్రభుత్వ ఆహారశాఖకు చెందిన అధికారి ఒకరు త్వరలో పెకింగు దర్శిస్తారని తెలుస్తున్నది

వదిలక్షల టన్నుల ఆహారధాన్యాలు ఇండియాకు సరఫరా చేయగలమని చైనా ప్రభుత్వం కొలది వారాలక్రితం భారత ప్రభుత్వానికి సూచించింది చైనా ప్రభుత్వంతో రాయబారాలు సఫలమైతే ఆహారధాన్యాల సరఫరా విషయంలో ఇండియా చైనాతో దీర్ఘకాల ఒడంబడిక జరుపుకొనవచ్చు

ఈ ఏడాది విదేశాలనుండి 40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతిచేయడానికి కేటాయించిన విదేశాల కరెన్సీలో కొంత మొత్తాన్ని చైనా ఆహారధాన్యాల కొనుగోలుకు ఖర్చు చేస్తారనికూడా తెలుస్తున్నది

అయితే చైనానుండి ఇండియాకు ఆహారధాన్యాలు దిగుమతి చేయడానికి ఒక ప్రధాన ప్రతిబంధకం ఉన్నది ఆహారధాన్యాల సరఫరాకు వలసిన రవాణాశాకలు ఇండియాకు కాని, చైనాకుకాని లేవు

ఈ సెలలో పెకింగుకు వెళ్ళే భారత ప్రభుత్వ అధికారి ఆహారధాన్యాల ధరలు న్యాయం రవాణావంటి విషయాలన్నిటిపై చర్చలు జరుపుతారు

ఇక్కడి చైనారాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు ఇలా ప్రకటించారు — "ఆహారకొరత ఫలితంగా భారతప్రజలు ఎన్నో కష్టనష్టాలకు గురి అవుతున్నారు ఈ విషయాన్ని చైనాప్రభుత్వం శ్రద్ధాసాన్నుభూతులతో పరిశీలిస్తున్నది ఈ ఉభయ దేశాలమధ్య స్నేహ సహకారాలు పెంపొందించే నిమిత్తం లోగడ సరఫరా చేయడానికి అంగీకరించిన 50 వేల టన్నులకాక, భారత ప్రజల అవసరాలకు తగినంత ఎక్కువ మొత్తాన్ని సరఫరా చేయగలమని మా ప్రభుత్వం ఇటీవల సూచించింది"

ఆహారధాన్యాలకు మారుగా ఇండియా చైనాకు ఇతర సరకులు ఎగుమతిచేసే ప్రాతిపదికపై ఈ ఏర్పాటు జరుగుతుందట చైనాకు అవసరమైన కొన్ని సరకులను ఇండియా సరఫరా చేయలేనపక్షంలో విదేశాల కరెన్సీకి వాటిని విక్రయించడంకాని, లేక దీర్ఘకాల ఒడంబడిక జరుపుకొనడం కాని సంభవమట

ధరలుకూడా ఇతర దేశాలలోని ధరలకన్న సరసంగానే ఉంటాయని తెలుస్తున్నది

చైనా సరఫరాచేసే ఆహారధాన్యాలలో గోధుమలు, బియ్యము, మైలో, ఇంకా ఇతరమైనవి కూడా ఉన్నాయట.

ఉప్పు విక్రయం ప్రభుత్వ నిర్వహణ

అహమ్మదాబాద్, ఏప్రిల్ 3 ఉప్పు వర్తకమును, వ్యాపారులచేతినుండి తొలగించి తమకు తామే నిర్వహించుటకు భారతప్రభుత్వము నిర్ణయించినట్లు తెలియుచున్నది ఉప్పును సహకార స్టోర్సులు దుకాణములందు అమ్మవలెనని రాష్ట్రప్రభుత్వములకు ఆదేశించినట్టు యు పి ఐ

భార్గవాపై అవిశ్వాస తీర్మానం ఓటమి

సిమ్లా, ఏప్రిల్ 3 తూర్పు పంజాబ్ ప్రముఖ మంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవాపై విశ్వాసరాహిత్య తీర్మానం ఈరోజున వీగిపోయింది తీర్మానానికి అనుకూలంగా 31 ఓట్లు ప్రతికూలంగా 35 ఓట్లు వచ్చినవి

కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నేటి అపరాహ్నం అసెంబ్లీ కమిటీ గదిలో సమావేశమై విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చించింది శ్రీకృష్ణ గోపాలదత్తు సమావేశానికి అధ్యక్షత వహించారు

రష్యా దుర్వాంచ

కొలరాడో, ఏప్రిల్ 2: స్వతంత్ర ప్రపంచాన్ని విభజించి అనంతరం పాదాక్రాంతం చేసుకోవాలని రష్యా శాంతి వాదాన్ని ఆలంబనంగా తీసుకొన్నదంతేగాని, తన విజయీపు విధానాన్ని ఎంతమాత్రం వదులుకోలేదని సమితిలో అమెరికా ప్రతినిధి శాంతన్ ఆస్టిన్ నొడిచ్చుట ఉపన్యసించారు.

అణుశక్తి కమిషన్ ఖర్చు

వాషింగ్టన్, ఏప్రిల్ 3 అణుశక్తి కమిషన్ వారి వినియోగానికి గాను 58 మిలియన్‌ల 800 వేల డాలర్లను కేటాయించ వలసిందని ట్రూమన్ నేడు అమెరికన్ కాంగ్రెస్‌ను కోరారు.

మెకార్థర్‌పై మాస్కో రేడియో ఆరోపణ

పారిస్, ఏప్రిల్ 2 కోమింటాంగ్ దుర్బాసీలను, విమాన పారధులను మెకార్థర్ కొరియాలో ఉపయోగిస్తున్నాడని మాస్కో రేడియో నేడొక ఆరోపణ చేసింది

ఫిబ్రవరి మార్చి నెలలలో 23 మంది టాంగ్ దుర్బాసీలు ఫార్మోజానుంచి రహస్యంగా కొరియా చేరుకున్నారని, మరో 800 మందికి ఫార్మోజాలో శిక్షణ ఇస్తున్నారని ఈ రేడియో అంటున్నది

అన్నిరైళ్లలో ఏర్ కండిషన్ పెట్టెలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 ఈ సంవత్సరం లోపుగా అన్ని రైళ్లయందు ఏర్ కండిషన్ పెట్టెలను చేయడమవుతుందని రైల్వే కమీషనర్ మంగళ వారము తెలిపిరి

వరంగల్లులో 4 గురు బందీల పరారీ

సికింద్రాబాదు, ఏప్రిల్ 3 గత 29 వ వరంగల్లు కోర్టునుండి పెంట్రలు జైలు కు పోలీసు బందోబస్తులో తీసుకొనిపోతున్న 4 గురు బందిపోటు దొంగలు తప్పించుకు పారిపోయినట్లు ఇప్పటికి వార్తలు వచ్చినవి

'సోవియెట్ రష్యాతో మైత్రి పశ్చిమరాజ్యాల వాంఛ'

బ్రిటన్ విదేశాంగమంత్రి మారిసన్ ప్రకటన

అట్లీ (వోర్సెస్టర్ షైర్), ఏప్రిల్ 2 "రష్యాతో స్నేహంగా ఉండాలనే పశ్చిమ రాజ్యాల కోరిక ఈస్నేహభావం గుర్తించి తదనుగుణంగా పశ్చిమ రాజ్యాలతో మైత్రి నెరపడానికి అంగీకరించ వలసిన దని బ్రిటిష్ విదేశాంగమంత్రి హెర్బర్ మారిసన్ ఈ రోజున రష్యాను అభ్యర్థించారు

విదేశాంగ మంత్రి పదవి స్వీకరణానంతరం ఆయన చేసిన మొదటి ప్రధానమైన రాజకీయ ప్రకటన ఇదే

మారిసన్ ఇంకా ఇలా ఉద్బోధించారు - "ప్రపంచంలోని ఇతర దేశాలతో కలసి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలలో పాల్గొనడానికి రష్యాకు ఇంకా అవకాశం ఉన్నది ఈ అవకాశం ఎప్పటికీ అలాగే ఉండాలికూడా

"పశ్చిమ రాజ్యాలతో స్నేహంగా ఉండడానికి రష్యా ఎప్పటికీ నిశ్చయించినా ఇప్పటికీ వలెనే రష్యాతో మైత్రి నెరపడానికి మనం సంసిద్ధంగా ఉంటాము

కొరియా వివాదం

"కొరియా వివాదం పరిష్కరించినంత మాత్రంచేత మూలప్రాచ్య సమస్యలన్నీ పరిష్కారం కావు అయినప్పటికీ కొరియా యుద్ధం సత్వరమే ముగిసేటట్లుచేసి, తతిమ్మా సమస్యల పరిష్కారానికి తగిన వాతావరణం నెలకొనేటట్లు చేయవలసి ఉన్నది

"తమకు వచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారం చైనా ప్రజలకు ఉన్నది చైనా అంతటిపై అధికారం కలిగిన ప్రభుత్వాన్ని పరిగణించడం ఒక వాస్తవ విషయాన్ని గుర్తించడం మాత్రమే చైనా ప్రభుత్వంతో ఎప్పటివలెనే సంబంధాలు కలిగి ఉండాలని బ్రిటన్ కోరుతున్నది

"ఇరుపక్షాల తృప్తి పరచినంత మాత్రంచేత భద్రతకు విజయం చేకూరదని అనుభవవల్ల మనం తెలుసుకున్న విషయం అయినా రాయబారాల ద్వారా మన వివాదాలు పరిష్కరించుకోడానికి బ్రిటన్ ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉంటుంది"

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 3 నేటిమధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్ ధరలు ఈవిధంగా ఉన్నవి

వాయిదాపండి 196 7 0, రోడీ వెండి 199 8 0, వాయిదా బంగారం 114 13 0, రోడీ బంగారం 114-8 0, కాంటరిస్ 78-2-0

అధికమైన ఉత్పత్తి అనగా తక్కువ ఖర్చు

ఇండియా రోటన్

భారత్ రంజిత్ వాహనా

400 పంకాలు రోజుకు..

27 యేండ్ల క్రిందట మేము తయారుచేసినది 200
ఇప్పుడు తయారుచేస్తున్నది నెలకు 10,000

I E W పంకాలకు నిరంతరం పెరుగుతున్న గిరాకీకి, వాటి నాణ్యతే కారణమని గ్రహించి, మా పరిశోధనశాలవారు, శ్రమతీసుకొని, అధునిక పద్ధతులమీద, ప్రత్యేకతరముగా పనిచేయునట్లు అత్యంతము శ్రేష్ఠమైన పరికరములతో వాడుతూ, ఉత్పత్తి అధికపడుపగలుగచేసియున్నారు తత్ అధికోత్పత్తివలన ఖర్చులు తగినవి అందువల్ల మేము I E W నాణ్యమైన పంకాలను తక్కువ ధరలకు యిచ్చుచున్నాము

కార

IEW India Fans
✓ ప్రచండ వ్రత్తమైన నాణ్యత
✓ వరసమైన ధరలు
✓ పని చెయ్యటంలో 60% పొద

అడగండి— మా కొత్త కాటలాగు అడిగి తెప్పించుకొని మా ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు ప్రయోజనమును పొందండి

ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్సు లిమిటెడ్ కలకత్తా బిల్డింగ్సు మౌంట్‌రోడ్డు, మదరాసు 2

కావలెను

భూశీపీపాలు, 40, 45 గ్యాలనులవి, మొదటిరకము విస్కీ, వదిరారా తీసివేసిన విస్కీ కావలెను "సెకండ్‌హాండ్ 4 బ పైపు కు" మండికి వరకు బేరింగ్ యినుపక్కబుడేకులు కావలెను వివరములకు: బాక్సు నెం 5/641/C/o ఆంధ్ర పత్రిక మద్రాసు

ప్రకటన

ఫ్రీ మార్కెట్ ముగ్గు ఆర్డర్లు కాగితాలోడ్లకు సరసమైన రేట్లలో బుకింగు చేయబడును అడ్వాన్సు అవసరము కాబుబు బుంగ్లీషులో వ్రాయండి G Ramanath Rao, Sugar Mill Agent, Bunder Mangalore Telegrams "Jayashri" Mangalore

అమ్మకము

డ్రైబ్యాటరీ- ఏసీ/డిసీ- 7 వాల్యు RCA వైపెన్సు కలిగినది 8 బ్యాండ్స్ ఆల్ వరల్డు, అమెరికా పోర్టబుల్ రేడియోలు, స్టాకులు కొద్దిగావున్నవి. తక్కువ ధరకు అవగా క్యాటలాగు ధర 595/-లు అమ్మకంధర వికగం రు 298/-లకు సప్లయి చేయబడును వెంటనే టెలిగ్రాం ఇవ్వండి Manocha Ltd 61 The Mall, Lucknow

టెండరు నోటీసు—

భీమవరము మునిసిపాలిటీ

ఆకులవారి రోడ్డుకు మూలెళ్ల వారి రోడ్డుకు ప్రత్యేకపురమ్మతులు చేయుటకు సీలుచేసిన టెండర్లు 7—4—51 తేదీ సాయంత్రం 4 గంటలవరకుకోరబడుచున్నవి

(1) ఎస్టిమేటు మొత్తము రు 4 500/
(2) టెండరు డిపాజిట్టు రు 225/
(3) టెండరు పేపరు ఖరీదు రు 1 8-0

(సం) ఎన్ రామమూర్తి, కమిషనరు

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే

జాలార్పేట గ్రేయిన్ పాపు వద్ద సరకులను తోలుట నిర్వహించుట మొదలైన ఏర్పాట్లు

జాలార్పేట వద్ద రైల్వే గ్రేయిన్ పాపులకు 1 5-1951 నుండి ఆరు నెలల వరకు గాని ఈ లోపుగ గ్రేయిన్ పాపు అర్జనైజేషన్ తెత్తివేసినయెడల అంతవరకుగాని సరుకులను సరుకులను సరవర్చుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను ఫారము ఖరీదు రు 1/ (ఒక రూపాయి మాత్రమే) మద్రాసు, పార్కు టౌనులోని యీ రైల్వే పేస్టరు అండ్ కాషియర్‌కు చెల్లించవలెను

టెండరులు పంపదలచినవారు టెండరు ఫారము ఖరీదుక్రింద చెల్లించు సొమ్ముకు పే మాస్టరు అండ్ కాషియర్ వల్ల యివ్వబడు అఫీషియల్ రసీదును చూపించి దినము సంతకముదారు అభిసునుండి కంట్రాక్టు షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారములను పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

పూర్తి చేసిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 17-4 1951 కా॥ 8 గంటలు

మద్రాసు 29 3 51 } సూపరింటెండెంటు, (రైల్వే గ్రేయిన్ పాపు)

రాయపురం స్టాకు డిపో వద్ద సరకులను మద్రాసు ఏరియాలో రైల్వే గ్రేయిన్ పాపులవద్దను సరకులను నిల్వ యేర్పాట్లు

రాయపురం స్టాకు డిపో వద్ద సరకులను

మద్రాసు ఏరియాలో రైల్వే గ్రేయిన్ పాపులవద్దను, 1 5 1951 నుండి ఆరునెలల వరకు గాని గ్రేయిన్ పాపు అర్జనైజేషన్ తెత్తివేసినయెడల అంతవరకుగాని సరుకులను సరుకులను సరవర్చుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను ఫారము ఖరీదు రు 1/ (ఒక రూపాయి మాత్రమే) మద్రాసు, పార్కు టౌనులోని యీ రైల్వే పేస్టరు అండ్ కాషియర్‌కు చెల్లించవలెను

టెండరులు పంపదలచినవారు టెండరు ఫారము ఖరీదుక్రింద చెల్లించు సొమ్ముకు పే మాస్టరు అండ్ కాషియర్ వల్ల యివ్వబడు అఫీషియల్ రసీదును చూపించి దినము సంతకముదారు అభిసునుండి కంట్రాక్టు షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారములను పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

పూర్తి చేసిన టెండర్లు తీసుకొనుటకు, ఆఖరు తేది 17 4 1951 కా॥ 8 గంటలు.

మద్రాసు 31 3 51 } సూపరింటెండెంటు, (రైల్వే గ్రేయిన్ పాపు)

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డ్)
కోఠీ, (హైదరాబాదు) తెలుగు మాట్లాడుగలరు.

గంటల పంచాంగం

విళంబి సం॥ ఫాల్గున బు॥ త్రయోదశి 1951 సం॥ ఏప్రిల్ 4 బుధవారం

బు॥ త్రయోదశి కా॥ 11 పూ॥ తె 4-20వర్జం వ 10 39 ల 12-6 కు.

బు॥ చతుర్దశి ఏప్రిల్ 5 గురువారం గు॥ చతుర్దశి వ 4 4 ఉ॥ తె 5 6 వర్జ్యం వ 3 14 ల 3 58 కు.

ఆంధ్రపత్రిక

ఉత్తరాయణ యొవరి ఏడవ సంవత్సరి
ఆంధ్రీయము తన మన బుద్ధ కగు జా
తీయులకు పత్రికనుండి పరాయణము
పరమధర్మపత్రము కాదు (మహాభారతము)

విళంబి సం॥ ఫాల్గున బు॥ త్రయోదశి

బుధవారం

విపరీతము

కుల నిష్పత్తి ఉత్తరువును ఆచరణ యందుంచుటకు మద్రాసు ప్రభుత్వము చూపుచున్న పట్టుదల కేవలము మౌర్ఖత్వమును సరిపోలుచున్నది

కుల నిష్పత్తి ఉత్తరువు భారత రాజ్యాంగము ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు విరుద్ధమని, మద్రాసు హైకోర్టు, గత సంవత్సరము తీర్పునిచ్చియుండెను రాష్ట్రోన్నత న్యాయస్థాన తీర్పు వారి పట్టుదలను చలింపజేయలేదు అతీర్పుపైని సుప్రీముకోర్టుకు అప్పీలు జేసిరి "మద్రాసుప్రభుత్వ కులనిష్పత్తి ఉత్తరువు రాజ్యాంగచట్టమునందలి 29 వ ఆర్టికిల్‌లోని రెండవక్లాజుకి విరుద్ధమా"ని సుప్రీముకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించెను, మద్రాసుప్రభుత్వవాదమును వినినవారము లేదనెను జానిమీద అప్పీలు జేయుటకు అవకాశము లేదు!

కాబట్టి సుప్రీముకోర్టు వ్యాఖ్యానమువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించుటకు మద్రాసు శాసనసభల కాంగ్రెసుపార్టీ అత్యవసర సమావేశము జరిపినది మొత్తము 207 సభ్యులందు 70 మంది మాత్రమే సమావేశమునకు హాజరైరి

సుప్రీముకోర్టు తీర్పువలనందువల్ల నిశ్చితమైన నిర్ణయము తీసికొనలేక పోతిమని పార్టీనాయకుడు తేలిపెను కాని పార్టీ కార్యదర్శి పత్రికలకు ఇచ్చిన ప్రకటన వారనుసరించి దలచిన కార్యవిధానమును తెలియజెప్పకున్నది రాజ్యాంగ చట్టమునే సవరించుటకు భారతప్రభుత్వమును అభ్యర్థించవలెనని పార్టీలో చాలామంది అభిప్రాయమైనట్లు తెలియజేయబడినది ఆది కాంగ్రెసు అభిమానుని అందరిని దిగ్భ్రాంతులను చేయక మానదు

కారణము, జస్టిస్ పార్టీ కుల తత్వ సిద్ధాంతమును కాంగ్రెసు ఆది నుండి ఎదిరించుచూ వచ్చినది ఇప్పుడు అదే కాంగ్రెసు ఆ సిద్ధాంతమునకే ప్రాకులాడుట విపరీతముగ కనుపడకమానదు

భారత ప్రభుత్వమును ఏ కారణమును పురస్కరించుకొని అభ్యర్థించిన దలచినదో వ్యక్తమగుట లేదు భారతప్రభుత్వము కులనిష్పత్తి విధానమును నిరసించుచూ ఇదివరకే ఆదేశము నిచ్చినది జానిని మద్రాసు ప్రభుత్వము లెక్కచేయలేదు తమకు కేంద్ర ప్రభుత్వము నకు నడచిన ఉత్తర ప్రత్యుత్తరములను ప్రకటించలేదు అట్టి సందర్భములో భారత ప్రభుత్వమును రాజ్యాంగమును నవరించమనుట కేవలము అక్షమానవరమగుట కాగలదు

భారత రాజ్యాంగము, భారతి నాయకులందు ఉత్తమోత్తములైన వారందరిచేతను నిర్మింపబడినది అది 30 కోట్ల భారతీయుల పక్షమున, ప్రమాణపూర్వకముగా అంగీకరింపబడినది ప్రాథమిక హక్కులనునవి ఆ రాజ్యాంగమునకు వెలుగులు వాటి సేవితముగకు నవరించినను ఫలితములగురించి తేరుగ చెప్ప నవరము లేదు భారతప్రభుత్వ వైఖరి ఎటులున్నను మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము కనుక, కులనిష్పత్తి విధానమునకు అనుగుణముగా మంత్రులు కాంగ్రెసు శాసనసభయందు తీర్మానమును ప్రతిపాదించిన జాతీయముగను, అంతర్జాతీయముగను నవ్వులపాలు కాగలదు

అసలు "వెనుకపడిన తరగతు"లని ఏమో వారు స్పష్టము చేయవలసి యున్నది అసలు ఆ పదమునకు ఉన్న అర్థమునకు, మద్రాసు ప్రభుత్వము ఏర్పరచిన అర్థమునకు సామ్యము లేదు.

కులనిష్పత్తి ఉత్తరువు రెండు దశాబ్దములుగ అచర్యాయం దున్నది ఇంతకాలముండి కూడ అది "వెనుకపడిన తరగతులవారిని" ఇంకనూ వెనుకపడిన వారినిగనే యించిన ఆ ఉత్తర్వుతో, మరితరులతో ఏర్పాటులోపముండి తీరవలెను కమ్యూనిజము వర్గవైషమ్యములను పురికొల్పునట్టిదని కాంగ్రెసు ప్రముఖులు వివర్శించుట కద్దు కులనిష్పత్తి కులవైషమ్యములను పురికొల్పునదని విస్మరింపరాదు

మదరాసుకు ఆహార ధాన్యముల సప్లయి

ఏప్రిల్‌కు 41 వేల టన్నుల కేటాయింపు

మదరాసు, ఏప్రిలు 3 ఆహార మంత్రి శ్రీ కె విశ్వనాథరెడ్డి ఈరోజు అసెంబ్లీలో శ్రీ రాజా ముత్తయ్య చెట్టియార్ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ ఇండియా ప్రభుత్వమువారు ఏప్రిలు నెలకొరకు ఈ రాష్ట్రమునకు మొదట్లో 10 వేల టన్నుల బియ్యము 12 వేల టన్నుల గోధుమ 11 వేల టన్నుల జొన్నలు మొత్తము 33 వేల టన్నుల ఆహార ధాన్యములను ఇవ్వదలిచిరనియు కాని ఆహార కొరతదృష్ట్యా కుప్పవల్ల మరో 8 వేల టన్నుల బియ్యము ఇచ్చుటకు అంగీకరించి మొత్తము కోటాను 41 వేల టన్నులకు పెంచిరని తేలియజేసిరి

మద్రాసు ప్రభుత్వంవారు ఈ సందర్భమును అవకాశముగ తీసుకుని మొత్తముఇచ్చే దమున్న రీ లక్షల టన్నుల కోటాను పెంచుట అవసరమని యూనియన్ ప్రభుత్వమునకు నచ్చజెప్పిరని మంత్రి గారు తెలియజేసిరి బియ్యము కోటాను 3 లక్షల టన్నుల కన్న పెంచే అవకాశము కనిపించుచున్నది అమెరికా సహాయము వస్తే మొత్తము కోటా నుకూడ పెంచవచ్చునే బర్మాలో బియ్యము పున్నదని తెప్పించ వలెనని వాణిజ్యమండళ్లు కొంతమంది శాసనసభ్యులు తెలుపుచున్న విషయమును ఆహార కొరతదృష్ట్యా యూనియన్ ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చెను ఎగుమతులు ఆస్తి బర్మా ప్రభుత్వముద్వారా జరుగుననియు ఈ సత్వరము 8 లక్షల టన్నుల మిగులును ప్రకటించియున్నారనీ, బర్మాను డి బియ్యము తెప్పరిచుటకు అవసరమగువర్యలా తీసుకొనగలమని ఇండియా ప్రభుత్వమువారు తెలియజేసిరనిగూడ మంత్రిగారు తెలిపిరి

శ్రీ చెట్టివాడ్ రాజా అనుబంధ ప్రశ్నకు సమాధానమిచ్చుచు మొత్తము కోటాను 6 లక్ష టన్నులకు పెంచినట్లు ఇంతవరకు అధికారికత్వ వర్తమానము అందలేదని మంత్రి గారు తెలిపిరి

శ్రీ విశ్వనాథం ప్రశ్నకు జవాబుగ విశాఖజిల్లాకు ఆహారధాన్యముల సప్లయి విషయమై ప్రజపరిహించుచున్నారనియు మిగులు ప్రాంతములలోని కొర్రిసులు ద్యూటీనిరాదన్నప్పుడు తరుగు ప్రాంతములకు ఆహారమును తీసుకొని వెళ్లుటకు అభ్యంతరమేమీ లేదని శ్రీ రోస్ విక్టోరియా చెప్పిరి

ఉరుగ్వేనుంచి 9600 టన్నుల గోధుమలు

బొంబాయి ఏప్రిలు 2 ఉరుగ్వేను చి 9600 టన్నుల గోధుమలు నేటిదినం యస్ యస్ ఈగిల్ అనే ఓడలో బొంబాయి రేవుకు వచ్చి దిగినాయి

"యస్ యస్ జలదూత" అనే ఇ కొత్త ఓడ బర్మానుంచి తెచ్చిన 7467 టన్నుల బియ్యాన్ని దింపుతున్నది

గత నెల మొత్తంమీద 84 ఓడలు విదేశాలనుంచి వివిధరకాల ఆహారవస్తువులను తెచ్చి బొంబాయి రేవులో దించాయి అని అప్పటికప్పుడు వివిధ ప్రాంతాలకు వెళ్ళిపోతూ వచ్చాయి

అందులో 20 ఓడలు అమెరికా, అర్జెంటయిన్, కెనడా ఆస్ట్రేలియాలనుంచి గోధుమలను తెచ్చాయి 5 ఓడలు పాకిస్తాన్ బర్మాలనుంచి బియ్యం తెచ్చాయి 3 ఓడలు ఇంగ్లాండునుండి పంచదార తెచ్చాయి 4 ఓడలు శిలోన్ నుంచి ఖరూరాలు తెచ్చాయి

గుంటూరుజిల్లానుండి 20 వేలటన్నుల బియ్యం ఎగుమతి

గుంటూరు, మార్చి 31 ఈ జిల్లా సప్లయి అధికారి శ్రీ సింహాద్రిగారు ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ 24 3 51 తేదీవరకు గుంటూరు జిల్లాలోనుండి 20 660 టన్నుల బియ్యం తరుగుజిల్లాలకు ఎగుమతి చేయబడినవని తెలిపిరి (స్వ వి)

మార్చి 31 వ తేదీ ఉదయమున విజయవాడదగ్గర కృష్ణనదిమీద బ్రిడ్జి, ఆవకాటకు దిగువన 0 60 అడుగుల ఎత్తున్న వర్షపు కొలతలు 1 4 అడుగులకు మించి (సుమారు 2½ రుకుల్లు)

ప్రముఖ కోయ కమ్యూనిస్టు సోయిగంగులు మృతి

అరెస్టు సందర్భములో జాపల్లె రాజయ్యగారి సాహసం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు మార్చి 31: ఆంధ్రకమ్యూనిస్టులు పోలీసులు సాగించి పరమక్రూరుడిని ప్రతిష్ఠగాంచిన కోయ కమ్యూనిస్టునాయకుడు సోయగంగులు, హైదరాబాద్ పరిసరాల ప్రాంతపు అడవిలో మృతిచెందాడు

ఇటీవల యితనిని జంగారెడ్డి గూడెం సమీపంలోని పాలవెర్ల గ్రామంలో, పోలీసులచే అరెస్టుచేయబడినసంగతి పాఠకులకు విదితమే పోలీసులు, యితనిని అరెస్టుచేయగలగుటకు పాలవెర్ల పాస్తవ్యోలు జాపల్లెరాజయ్యగారు ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసములే కారణమైనట్లు, యిప్పుడే వివరములు తెలియవచ్చినవి

గత సోమవారం 3 గంటలవేళ రాజయ్యగారు తమ యింటిముందు పనులుపోలు పీతుకుచుండగా, సోయగంగులు పనుకగా రాజయ్యగారిని సమీపించెను ఆ వస్తున్నవారెవరని రాజయ్యగారు ప్రశ్నించగా తాను సోయగంగులనీ, రాజయ్యగారికోసమే వచ్చితిమని చెప్పెను రాజయ్యగారు తమకు వచ్చిన ఆపదగ్రహించుకూడా పైకి యేమాత్రం కొట్రుపాటు కనపడనివ్వకుండా, పోలు పీతికి పూర్తిచేసి యింట్లోకివచ్చిరి గంగులు కూడా ఆయన వెనకాలే యింట్లోకి వచ్చెను రాజయ్యగారు పోలుపెంబుభద్రపరచి వెనుకకు తిరుగగా గంగులు అప్పటికి తిప్పై ఉత్తరీయం వాటువ భద్రపరచి పీపుకు కనపడకుండా కట్టుకొన్న తుపాకీతీసి రాజయ్యగారివైపు గురి చేయబోయేటంతలో అంతిట రాజయ్యగారు తామ 60 సం॥ముల ముదుగులియైన సంగతి ప్రత్యర్థి 30 యేండ్ల వయస్సున బలిష్ఠుడై యున్న సంగతి, ఆ సేకమందిని అతను హత్య చేసెనన్న సంగతి ఏమాత్రం గమనించకుండా ధైర్యంతో అతనిపైబడి తుపాకిని పెల్చకుండా పట్టుకొనెను ఈ విధంగా సుమారు 15నిముషములపాటు పెనగులాడిరి రాజయ్యగారు తమ పట్టువిడువ లేదు ఇ తలో యీ సరర భంగిని రాజయ్యగారి నాకర్లు రాముడు కంగదు అనే యువకులు అచటికివచ్చి రాజయ్యగారికి తోడ్పడి గంగులను విరోధపరుచుచేసి స్తంభమునకు కట్టివేసిరి

రాజయ్యగారు అంతట జంగారెడ్డిగూడెం పోలీసువారికి కబురుపంపిరి

తనను పోలీసులకు ఒప్పగించబడినది వదలి వేసినట్లయితే తక్కువలో 3 వేల రూపాయలు నిచ్చెదనని తాను వీరిలకు సేవచేయుచుండుంగా ఆసలు తనను పట్టుకోవ పెందుకని తనను వదలక పోతే తన అనుచరులు వధించి కసిదీర్చుకొనెదరని, రాజయ్యగారినగంగులు హెచ్చరించెను రాజయ్యగారు తనకు 80 సం॥రాల వయస్సు వచ్చిందని ప్రజలకు గంగులవంటి దుష్టుల బారినుండి రక్షించుటలో చావవలసి వచ్చినా చావుదీయనని బదులు చెప్పిరి

ఇంతలో పోలీసువారు వచ్చి గంగులను అరెస్టు చేసి వ్యాధీనపరచుకొనిరి అతనివద్ద నుండి ఒక యుస్టెడ్ స్టేట్సు పాకెట్ గైడర్ తుపాకినీ 80 తూటాలను స్వాధీనముచ్చు చేతిబాంబునూ, కొత్త కమ్యూనిస్టు పార్టీ పత్రికలను స్వాధీనపరచుకొనిరి

మరునాడు గంగులు పోలీసువారితో మేడిశెట్టివారిగూడెం హత్య, దొబిడీలూ, పోలీసుల్లో దోపిడీలూ, తాను పాలొనినవి పాస్తవమేనని, గత సంవత్సరం సాయుధ విజర్వ జమేదార్ పి రామమూర్తి అల్లెపల్లి హత్య చేసినది తానేనని ఒప్పుకొనెను, పోలీసుల్లో దోపిడీలూ తాను అపహరించిన తుపాకిని అడవిలో దాచానని చూపించెదనని చెప్పాడట మద్రాసు పోలీసువారు హైద్రాబాదు పోలీసులు మరి కొంతమంది గంగులను వెంట బెట్టుకొని సిమాపంలో హైద్రాబాదు సరిహద్దు అడవులలోకి వెళ్లుతుండగా పాలకొర్లపల్లి గంగులను పట్టుకొనుటలో తోడ్పడిన రాజయ్యగారికి హైద్రాబాదు ప్రభుత్వం తరఫున అభినందనలు తెల్పి, వెయ్యి రూపాయల కిమ్మతుగల రెండు గుర్రాలు బహుమతి కొత్త తుపాకీని బహూకరించిరి హైద్రాబాదు ప్రభుత్వ పారితోషికం గూడా త్వరలో నే లభించగలదని చెప్పిరి

జిప్సులా ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉన్నదనీ అ హక్కుకు అమలు జరిపే అధికారం భద్రతామండలికి ఉన్నదనీ, ఇండియా పాకిస్తాన్ ఒప్పందం అంగీకరించినది ఎటువంటి ఆక్షేపణలు చెప్పినా ఆ ఒప్పందం అమలు జరిగేట్లు చూచుట మే భద్రతామండలి కర్తవ్యం

నోటుతీసుకు నేరుండు భారత ప్రతినిధి కొన్ని అంశాలను ప్రస్తావించారు జాతి విషయమై చర్చించవలె కొని, జాతిని పాకిస్తాన్ నిశాకరిస్తున్నదని మాత్రం మండలి గుర్తించాలని కోరుతున్నాను

ఈ సందర్భంలోనే బి ఎన్ రావుగారు పాయింటు ఆఫ్ ఆర్డర్ ని ప్రతిపాదించారు దాని తరువాత జస్టిస్ గారు మాటాడుతూ, కాశ్మీర్‌లో ఇండియా కాన్స్టిట్యూషన్ అమలుపరిచేటట్లు చూడాలనీ, పోలీసుల్లో దోపిడీలూ తాను అపహరించిన తుపాకిని అడవిలో దాచానని చూపించెదనని చెప్పాడట మద్రాసు పోలీసువారు హైద్రాబాదు పోలీసులు మరి కొంతమంది గంగులను వెంట బెట్టుకొని సిమాపంలో హైద్రాబాదు సరిహద్దు అడవులలోకి వెళ్లుతుండగా పాలకొర్లపల్లి గంగులను పట్టుకొనుటలో తోడ్పడిన రాజయ్యగారికి హైద్రాబాదు ప్రభుత్వం తరఫున అభినందనలు తెల్పి, వెయ్యి రూపాయల కిమ్మతుగల రెండు గుర్రాలు మరి కొత్త తుపాకీని బహూకరించిరి హైద్రాబాదు ప్రభుత్వ పారితోషికం గూడా త్వరలో నే లభించగలదని చెప్పిరి

నగరి

పుత్తూరు, తమకు గ్రామాలలో మార్చి 30 న కి తుక్కుల వర్షము కురిసినది.

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్ష ఎన్నిక

ఇంజంక్షన్ పిటిషన్ కొట్టివేత

గుంటూరు, ఏప్రిలు 1 ఈ జిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నికవిషయమై మునసబు కోర్టులో దాఖలుచేయబడిన ఇంజంక్షను పిటిషను కొట్టివేయబడినది

వాది ప్రతివాదులు యిరువురిపక్షులు వారి తరింపవలయునని కూడ తీర్పుయిచ్చిరి

మార్చి 19 వ తారీఖున యీ జిల్లాబోర్డు అధ్యక్షుని యెన్నిక జరగవలసి యుండగా ఆరోజు ఆ సమావేశము ప్రారంభముకాగానే ఇరువురు మల్లిఖార్జునసంగారు (కొత్తగా యెన్నికైన జిల్లాబోర్డు మెంబరు) ముసబుకోర్టులో దాఖలుచేసిన పిటిషనుమీద కోర్టువారు అధ్యక్షుడెన్నిక నిలుపుదలచేస్తూ ఇంజంక్షను ఆర్డరు జారీచేసినసంగతి ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే

మార్చి 17 వ జరిగిన గుంటూరు జిల్లాబోర్డు కాంగ్రెసుపార్టీ సమావేశంలో శ్రీ కరణం రామస్వామి చౌదరిగారు యేకగ్రీవంగా యెన్నుకొనిన సంగతి కూడ పాఠకులకు విదితమే

ఆంధ్రరాష్ట్ర అధ్యక్షఎన్నిక

విజయవాడలో పోలీసు బందోబస్తు

విజయవాడ, ఏప్రిలు 3 ఈ నెల 11 వ యిచ్చట జరుగనున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుఎన్నిక సందర్భమున, దేశం నలుమూలలనుండి కనీసం 30 వేల మందియైనా వస్తారని అనుకొనుచున్నారు

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు నిన్న లక్ష్మీటాకీస్‌లోనూ, మరుసటిరోజున ఏప్రిలు 11 న జరగ నూహించుము అదుపులో పెట్టుటకుగాను 1000 మంది పోలంటర్లను తయారుచేయుటకు నిర్ణయించిరి

విజయవాడ పురపాలకసంఘ ఉపఎన్నిక

విజయవాడ, ఏప్రిలు 3: ఈ పురపాలక సంఘమునకు 18 వ వార్డునుంచి జరిగిన ఎన్నికలో పద్మావతి అధ్యక్షురి యం ఎ పాకిస్తాన్ గారు సోదరపోటీలో గెలుపొందిరి పాకిస్తాన్ గారికి 740 ఓట్లు వచ్చినవి వీరితో పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థికి 410 ఓట్లు వచ్చినవి పురపాలకసంఘ కమీషనరీయా మధ్యాన్నాన్ని ఎన్నిక ఫలితమును ప్రకటించెను

ఏప్రిల్ 5 న మహాకాళి రాక

విజయవాడ, ఏప్రిలు 3 ఇప్పటికి కింకా ఎన్నికలు జరుగకుండా మిగిలిపోయిన ఆరు నియోజకవర్గాలలోనుఎన్నికలను నిర్వహించుటకుగాను, పాటిల్ పనులుపట మహాకాళి వారి జయంతను ఏప్రిల్ 5వ యిచ్చటికి వచ్చెదరని చెల్లడింపబడినది

కమ్యూనల్ జీ ఓ పైశాసన సభలకాంగ్రెసు పార్టి చర్చ

మద్రాసు, ఏప్రిలు 3 కమ్యూనలు జీ ఓ పై సుప్రీంకోర్టు విచారణ ఫలితగా ఏర్పడిన పరిస్థితిని చర్చించుటకు గాను మద్రాసు శాసన సభ కాంగ్రెసు అత్యవసర సమావేశ కటి నిన్న సాయంకాలం రాజాజీహాలులో జరిగెను దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు అధ్యక్షతవహించిరి కళాశాలల్లో ప్రవేశమును ప్రభుత్వోద్యోగులలోకి అభ్యర్థులను ఎన్నుకొనుటనును యీ కమ్యూనలు జీ ఓ సమంజసమని కొందరు వాదించిరనీ, బిటిషు ప్రభుత్వ పరిపాలన క్రింద ఏ సిద్ధాంతంపై జస్టిసు పార్టీతో కాంగ్రెసు పోరాడి విజయం సాధించినదో ఆ సిద్ధాంతమునకువ్యతిరేకంగా వర్తించదలచటం కాంగ్రెసు పద్ధతికి తగదని మరి కొందరు వాదించినారనీ తెలుస్తున్నది!

నెహ్రూ అభయం

(1 వ పేజీ తరువాయి)

సర్వాధికారములయందు కాంగ్రెసు కలుగుండనీ కాశ్మీర్ ప్రజలకే కాదు, యావత్ప్రపంచానికి తెలుసు ఒకవంతాన యుద్ధంలోకోస్తే తప్ప భారతదేశం తనంతతాను ఒక్కవాటికి కమ్యూనికి కాలుదువ్వదు కాశ్మీర్‌లో కూడా అవతలవాళ్లు మమ్మల్ని యుద్ధ లోకి దింపబట్టే తప్పని పరిగా దిగవలసివచ్చింది అవతలివాళ్లు యుద్ధానికి దడ్రుచ్చి అంటున్నప్పుడు, ఆత్మగౌరవంగల ఏజాతి అయినా ఆసవాలును ఎదుర్కొని తీరుతుంది ఎదుర్కొని తీరాలి ప్రమాదం అంటూ ఏ వైపు నుంచి వచ్చినా, భారతదేశం ఇప్పుడే కాదు ఎప్పుడూకూడా ఇలాగేచేసి తీరుతుంది మళ్లీ అంగ్లో అమెరికన్ తీర్మానం విషయం ఎత్తుకుని "ఆతీర్మానాన్ని అంగీకరించి నట్లయితే కాశ్మీర్ ప్రజలకు కేటాయించిన హక్కులను తొలగించి వారిని అంగీకరించి నట్లయితే వారు ఇదివరకే కోరినట్లు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి వారి అభిప్రాయాన్ని గౌరవించి వారు కోరినట్లు కాశ్మీర్ ప్రజలకు కేటాయించిన హక్కులను తొలగించి వారిని అంగీకరించి నట్లయితే ఆ తీర్మానం ప్రకారం

వట్టి వేరు చాపలు

కోరిన కొలతలలో పంపెదము

ది కన్‌కన్ ప్రొడక్ట్సు కంపెనీ

హొమర్లకోట

నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టులో

దావా నం 8495 ఆఫ్ 1950

వాది ఎం ఎస్ గోవిందప్ప నాయుడు

ప్రతివాది తుగా సంజీవి అమ్మాళ్ వందిమంగళ, రామాపురం, తిరత్తిని తాలూకా

ప్రతివాదికి తెలుపడ మేమనగా, 15—12—1947 తేది ప్రామిసరీనోటు కాబాటు బాకీ రు 616—8—0 ఖర్చులకొరకు కాబట్టుకొనుటకు వాది తెచ్చిన పైదావా స్మాల్ కాజెస్ కోర్టు చిఫ్ జడ్జిగారియెదుట 10—4—1951 తేది నాయిదా వేయ బడినది ఆ రోజు ప్రతివాది స్వయముగా గాని క్లీరు జ్ఞాపకముగాని హాజరుకానిచో, ఆమె పరోక్షమున్న వా విచారింపబడును

మద్రాసు, 29 3 51 } ఏ శ్రీరంగాచారియర్ వాది తరపు అడ్వొకేటు

ఆలోచించండి † ఆచరించండి

పీకిత్రిలోను, పీ ప్రభావ వర్ణనతోను దిన మంతయు నా నోరు విందియుండ నిమ్మ ఆలోచించండి! ఎంతమంది ఈలాగు ఒప్పుకొనుచున్నారు? ప్రొద్దుటనుండి సాయం త్రము వరకు ఎన్నిమాటలు చెప్పుడము మరచి పోవుట అన్నిమాటలు చేయుడు వినుచున్నారు ఒకమాటయైన పోదు ఆకడుపోజాన జదాణ చెప్పవలెను

The Roses Kotagiri Nilgiris

బెంగుళూరులో బసలు

మీరు బెంగుళూరులో వున్నప్పుడు దిగువచోట్ల బసచేయండి (1) శాస్త్రి హోటల్ & రెస్టారెంటు, చిక్ పేట (2) హోటల్ బృందావన్, కోకు రోడ్డు, (3) హై గ్రౌండ్సు హోటల్, సం 5, క్రిసెంట్ రోడ్డు శ్రేష్ఠమైన భోజనము మంచి పొకర్యములు

అన్ని మందులపాపులలోను లభిస్తుంది

ఇది ప్రత్యేకపద్ధతిలో పొసగబడిన శేషమానె నుండి తయారుచేయబడినది దాని మహిమ వేత దీర్చి విషక్రిములను పోగొట్టి చర్మరంధ్రము లోనికి చొచ్చుకొనిపోయి చర్మమును పూర్తిగా శుభపరచును మంచి సువాసన కలది అతి మన్నికైన చర్మమునకుగూడ విరుద్ధాయుపైనది

A CALCHEMICID PRODUCT

మద్రాసుఆఫీసు 6/143 ప్రొవ్వే జీటి మద్రాసు

HYDROCELE

ఒరుబీటిము అస్టాంగ్ లేప్

అనే మందు అన్నిరకాల ఒరుబీటి జబ్బును పోగొట్టు ది వ్యాధి ఎంత ముదిరినదైనా ఒరుబీటి కీళ్ళ వాత నడుము నొప్పి కతరముల పోటు జాడ్య వాత మ్యుమెటిజమ్ పూర్తిగా హీనత పరుచు కీళ్ళలో కొట్టు మొదలైన వాటికి కి శాశ్వత విరుగుడు రు 10/ పోస్టేజి వేరు జాబితా ఇంగ్లీషులో

M u C B LABORATORIES.
Po t B N 2342 B mb y 2
Sol A ts fo M d s Pred y
Sh ee SARADHA MEDICALS
90 Ang l mmd K l St
Chool MADRAS

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు సెగ సహాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగుకు చిరునామా డి వి రెడ్డి అండ్ కో (రిజిస్టర్డ్) ఆశ్రమము గోపాలపురం తూ గోదావరి

ధూమపాన నిషేధ చట్టం

అసెంబ్లీ ఆమోదం

మదరాసు ఏప్రిల్ 2 మదరాసు అసెంబ్లీ నేడు మధ్యాహ్నం సమావేశమయినప్పుడు సినిమా హాల్సులో ధూమపాన నిషేధ చట్టంపై చర్చ సాగింపబడినది సలాం సాహెబుగారు పొగాకు కంట్రోలు వ్యవహారము కేంద్రప్రభుత్వంవారి స్వాధీనములోనిది కదా వారి రాబడి తగించు యీ పొగ త్రాగు నిషేధచట్టం క్రమబిరదం కాదా యని అడిగిరి జవాబు లేదు

కోసల్రాంగారు సూటికి 90 మంది సినిమాలలో పొగత్రాగే అలవాటు గలవారనియు, త్రాగకూడదని శాసనంచేయుట సబబుకాదనియు, మా ఎం తివకూడదని గూడ శాసనం చేయుటకు దీనికి భేదంలేదనియు పొగత్రాగి చో కలరా దరిచేరదని డాక్టరుల అభిప్రాయము కనుక, సిగరెట్టు త్రాగుట నిషేధించు చట్టం చేయుట అవసరమనిరి

ఎం పి గోవిందమీనను శాసనసభలో కూడా సిగరెట్టు త్రాగుటకు అనుమతిస్తే బాగుండునని వాడయినప్పటికి, తాను చట్టమును బలపరుస్తున్నానని ఇతరులకు కష్టం గాను కుటుంబాలకు సినిమాలలో పొగత్రాగుట నిషేధించుట మంచిదనిరి వైశ్యులలో ప్రక్కనున్నవారి అనుమతితోగాని పొగ త్రాగకూడదని విధుమంగలదనిరి చట్టంచేసి ప్రచారం చేసినచో యీచట్టం జయప్రదంగా అమలు జరపవలసివచ్చునప్పటికి సేల సుబ్రహ్మణ్య ఎల్లిగారు చట్టం బలపరిచిరి

డా॥ శామ్యూలుగారు చట్టమును బలపరచుచు, వైద్యశాస్త్రం ఏదీకూడా పొగత్రాగుటను బలపరచలేదు అది చెడు అలవాటనియే తేలుచున్నది పొగమలవల నికోటిను విషము శరీరంలో ప్రవహించి రక్తనాళములను తెరచును దేహాలయములకు పోయినప్పుడు పొగ త్రాగుట మానివేస్తే సినిమాలకు పోయినపుడు కూడా మానివేయవచ్చును కక్కసుగారు బలపరిచిరి కాటిరెడ్డిగారు పొగ త్రాగుడు పొగ త్రాగుడు వలటి దేవనియు అమలు జరుపుట కష్టమయినా శాసనం చేయుట మంచి దేనని రి సిగరెటు అలవాటు యిదివరకున్న యిపుడు ఎక్కువయి హైస్కూలు విద్యార్థులుకూడ సిగరెట్లు ఎక్కువ త్రాగుచున్నారు కనుక పూర్తిగా నిషేధించినా పొగుడుచునిరి స్త్రీ స్వాతంత్ర్యం పేరిట స్త్రీలుగూడ త్రాగుడు, సిగరెట్లు పేర్చుకొంటున్నారు దేశము అలవాటు ప్రబలుచున్నది కనుక అతికట్టాలి దానివల్ల డబ్బుదండగకూడా తిరువనిరి స్వామి హజాబందుగారు

